**SRI Y.N.COLLEGE (AUTONOMOUS),NARSAPUR**
**(Affiliated to Adikavi Nannaya University)**
**Accredited by NAAC with A Grade**
**DEPARTMENT OF HINDI**

## Gandhi Rally






# మహాత్ముడు చూపిన మార్గం అనుసరణీయం

**నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే:** గాంధీ మహాత్ముడు ఆచరించి చూపిన అహింసా మార్గం అందరికీ అనుసరణీయమని వైఎన్ కళాశాల కోశాధికారి పోలిశెట్టి రఘురామారావు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ కళాశాల గాంధీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పట్టణంలో విద్యార్థులతో శాంతి ప్రదర్శన చేశారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. మొగల్తూరులో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానికంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

నరసాపురంలో శాంతిప్రదర్శన చేస్తున్న గాంధీ అధ్యయన కేంద్రం విద్యార్థులు, అధ్యాపకులు, పాలకవర్గ సభ్యులు

**పెనుగొండ, ఆచంట, న్యూస్‌టుడే:** పెనుగొండ గాంధీబొమ్మల సెంటర్‌లో పలువురు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆచంట పౌర ప్రాథమిక పాఠశాలలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**పాలకొల్లు పట్టణం, యలమంచిలి, న్యూస్‌టుడే:** పాలకొల్లు గాంధీబొమ్మల కూడలిలో విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు మామిడి వెంకటేశ్వరరావు, రేపాక ప్రవీణ్ భాను తదితరులు పాల్గొన్నారు. యలమంచిలి మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మేడపాడులో కూడా కార్యక్రమాన్ని జరిపారు. ఎంపీడీవో సీహెచ్. త్రిశూలపాణి, తహశీల్దార్ ఎల్. నరసింహారావు పాల్గొన్నారు.

**30.01.2023: Mr.K.L.Ganesh Kumar Lecturer in Hindi participated Gandhiji peace Rally on 30.01.2023**